

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతి యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 21, మే 2026 | సంపుటి :16 సంచిక :54 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

# సంక్షేమ పథకాల అమలుకు
# కులగణన తప్పనిసరి



2 లో..

కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం

ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుంది

అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవు

కులగణనపై సీజేఐ ధర్మాసనం కీలక తీర్పు

కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కుల గణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు.సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది.



## 'మీ ప్రధానమంత్రి, హోం మంత్రి ద్రోహులు...

మోదీ, అమిత్‌షా, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ద్రోహులు.

అంతాకలిసి దేశాన్ని అమ్మేసేందుకు పనిచేస్తున్నారు

వీర సావర్కర్... వీర పాసీ, గాంధీ, అంబేద్కర్‌పై బీజేపీ-ఆర్ఎస్ఎస్ దాడి

దేశంలో ఆర్థిక తుఫాన్ ముంచుకొస్తోంది.

విపక్ష నేత రాహుల్ గాంధీ

వార్త 2లో

భారీగా ఎండలు.. తెలంగాణ ప్రజలకు

## సీఎం రేవంత్ కీలక సూచనలు..



తెలంగాణలో ఎండల తీవ్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తమయ్యారు. ఎండల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగాన్ని, రాష్ట్ర ప్రజలను ఆయన అలర్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ ప్రత్యేక హెచ్చరికలు కూడా జారీ చేసింది. దీంతో అధికారులు, రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

వార్త 2లో

2



## ఫోన్ ట్యాపింగ్ నిందితులు, కుట్రదారులు జైలుకెళ్లడం ఖాయం: మధుసూదన్

ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి విచారణ ముగిసింది.

కేసీఆర్ కుటుంబ పాలనను

## అంతం చేశాం: బండి సంజయ్

బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారు

ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారు.

నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను..

చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించా

2



బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు. కమిట్‌మెంట్‌తో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడతారని చెప్పుకొచ్చారు.



## అన్నాడీఎంకేతో ఎలాంటి పొత్తులు లేవు... సీపీఎం వార్నింగ్‌పై టీవీకే

అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారనే ఊహాగానాలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తోసిపుచ్చింది. తమ ప్రభుత్వానికి అన్నాడీఎంకేతో ఎలాంటి పొత్తులు లేవని స్పష్టం చేసింది.

2



2

## చంద్రయాన్-3 మరో సంచలనం.. విక్రమ్ ల్యాండర్ కీలక ఆవిష్కరణ..

నిర్మలా సీతారామన్‌తో భేటీ..

## తెలంగాణకు అదనపు ఆర్థిక సాయం కోరిన భట్టి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం ముగిసింది. రాష్ట్ర అభివృద్ధి, విద్యా మౌలిక వసతులు, మూలధన వ్యయాలకు సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఏఎస్‌సీఐ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్య మంత్రి కోరారు.

2



## రైళ్లలో అగ్నిప్రమాదాలు ప్రమాదవశాత్తు జరిగినవి కావు: రైల్వే శాఖ

న్యూఢిల్లీ:

దేశంలో ఇటీవల జరిగిన రైళ్లలో అగ్ని ప్రమాద ఘటనల వెనుక అసాంఘిక శక్తుల ప్రమేయం ఉందని రైల్వే శాఖ తెలిపింది. తమ అంర్గత దర్యాప్తులో ఈ విషయం బయటపడిందని పేర్కొంది. ఇవి ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలు కావని స్పష్టం చేసింది. ఇటీవల రాజస్థాన్‌లోని అమర్‌పుర, కోటా, బిహార్‌లోని ససరాం, బెంగాల్‌లోని హౌరాలో నాలుగు వేర్వేరు రైళ్లలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ దర్యాప్తు నిర్వహించగా.. పలు కీలక విషయాలు బయటపడినట్లు రైల్వే శాఖ వెల్లడించింది.



# ‘మీ ప్రధానమంత్రి, హోం మంత్రి ద్రోహులు...

మోదీ, అమిత్‌షా, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ద్రోహులు.

అంతాకలిసి దేశాన్ని అమ్మేసేందుకు పనిచేస్తున్నారు

వీర పాసీ, గాంధీ, అంబేద్కర్‌పై బీజేపీ–ఆర్ఎస్ఎస్ దాడి

దేశంలో ఆర్థిక తుపాన్ ముంచుకొస్తోంది.

విపక్ష నేత రాహుల్ గాంధీ

మోదీ, అమిత్‌షాపై మళ్లీ రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు..

మండిపడిన బీజేపీ

రాయబరేలి: న్యూస్‌వార్ ప్రతినిధి

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మళ్లీ తన వ్యాఖ్యలతో రాజకీయ వేడి రగిల్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వారిని ‘ద్రోహులు’గా పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.‘మీ ప్రధానమంత్రి, హోం మంత్రి ద్రోహులు. బీజేపీ–ఆర్ఎస్ఎస్ వ్యక్తులు మీ ముందుకు ఎప్పుడు వచ్చినా బహిరంగంగానే ఈ మాట చెప్పండి. మోదీ, అమిత్‌షా, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ద్రోహులు. అంతాకలిసి దేశాన్ని అమ్మేసేందుకు పనిచేస్తున్నారు. రాజ్యాంగం, వీర పాసీ, గాంధీ, అంబేద్కర్‌పై బీజేపీ–ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయి’ అని రాహుల్ విమర్శించారు. పెట్రోల్, డిజిల్ సహా నిత్యావసర వస్తువుల ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతున్నాయని, సామాన్య కుటుంబాలపై పెనుభారం పడుతోందని రాహుల్ అన్నారు. ‘దేశ ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. ప్రజల బాధలేవీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశంలో ఆర్థిక తుపాన్ ముంచుకొస్తోంది. రాబోయే మూడు నాలుగు నెలల్లో గతంలో ఎన్నడూ చూడనంత స్థాయిలో ద్రవ్యోల్బణం ఉండబోతోంది. గ్యాస్, ధాన్యం, ఆయిల్ ధరలు రాబోయే రోజుల్లో ఎంత పెరగబోతున్నాయో మీరే చూడండి’ అని రాహుల్ అన్నారు. ఇలాంటి సమయంలో ఉత్తుత్తి నినాదాలు దేశాన్ని కానీ, రాజ్యాంగాన్ని కానీ పరిరక్షించలేవన్నారు. ఆర్థిక వ్యవస్థను పారిశ్రామిక వేత్తలు, అమెరికాకు మోదీ అప్పగించేశారని, ఇప్పుడు మాత్రం ప్రజలను విదేశాలకు వెళ్లొద్దని, బంగారం కొనవద్దని సలహాలిస్తున్నారని విమర్శించారు.

### తిప్పికొట్టిన బీజేపీ

రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బీజేపీ వెంటనే తిప్పికొట్టింది. యావద్దేశాన్ని అవమానించేలా రాహుల్ వ్యాఖ్యలున్నాయని తప్పుపట్టింది. ‘రాహుల్ ఈ దేశ ప్రజలను అవమానిస్తున్నారు. పాకిస్థాన్ భాషలో మాట్లాడుతున్నారు. 140 కోట్ల మంది భారతీయులను ద్రోహులని చేస్తున్నారు. ఆనువంశిక రాజకీయాలకు ప్రతినిధిగా మాట్లాడుతున్న మాటలు ఆయన మైండ్‌సెట్‌కు అద్దంపడుతున్నాయి. అర్బన్ నక్సల్స్ తరహాలో ఆయన మాట్లాడుతున్నారు’ అని బీజేపీ విమర్శించింది.

# అన్నాడీఎంకేతో ఎలాంటి పొత్తులు లేవు... సీపీఎం వార్నింగ్‌పై టీవీకే

చెన్నై: న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారనే ఊహాగానాలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (ఎఖ) తోసిపుచ్చింది. తమ ప్రభుత్వానికి అన్నాడీఎంకేతో ఎలాంటి పొత్తులు లేవని స్పష్టం చేసింది. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటే ప్రభుత్వానికి మద్దతు కొనసాగించే విషయాన్ని పునరాలోచిస్తామంటూ సీపీఎం హెచ్చరికల నేపథ్యంలో టీవీకే తాజా వివరణ ఇచ్చింది. సీపీఎం, వీసీకేతో సహా మూడు పార్టీలను ప్రభుత్వంలో చేరాల్సిందిగా ఆహ్వానించిన విషయాన్ని టీవీకే నేత, ప్రజాప్రనులు, క్రీడా శాఖ మంత్రి ఆధవ్ అర్జున గుర్తు చేశారు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వారం రోజుల సస్పెన్స్‌కు తెరదించుతూ సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు టీవీకేకు మద్దతు ప్రకటించాయి. అయితే అసెంబ్లీలో ప్రభుత్వ బలపరీక్షకు అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటించడంతో ఆ వర్గానికి ప్రభుత్వంలో చోటు కల్పిస్తారనే ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే వర్గం ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని టీవీకే ప్రభుత్వం నిర్ణయిస్తే ఆ పార్టీ ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతుపై పునరాలోచన చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం ఇటీవల హెచ్చరించారు. డీఎంకే, అన్నాడీఎంకేకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని, అన్నాడీఎంకే సపోర్ట్ తీసుకున్నా, అన్నాడీఎంకే ప్రభుత్వం కొనసాగించాలనుకున్నా ప్రజా తీర్పును వమ్ము చేసినట్టేనని అన్నారు. తమిళనాడు మరోసారి ఎన్నికలకు సిద్ధంగా లేకపోవడం, గవర్నర్ పాలన ద్వారా బీజేపీ దొడ్డిదారిన తమిళనాడులో అడుగుపెట్టడం ఇష్టంలేకనే తాము టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

### మంత్రివర్గ విస్తరణపై..

కాగా, మంత్రివర్గం విస్తరణపై ఆధవ్ అర్జునను మీడియా ప్రశ్నించగా, త్వరలోనే దీనిపై టీవీకే బాస్ విజయ్ ఒక ప్రకటన చేస్తారని సమాధానమిచ్చారు. ఐదు సీట్లతో టీవీకే ప్రభుత్వంలో కీలకంగా ఉన్న కాంగ్రెస్‌కు చోటు కల్పించే అవకాశాన్ని ఆయన ధ్రువీకరించారు. ఇద్దరేసి ఎమ్మెల్యేలు కలిగిన సీపీఎం, వీసీకే, సీపీఐ, ఐయూఎంఎల్ పార్టీలు టీవీకే ప్రభుత్వానికి బయట నుంచే మద్దతు ఇస్తున్నాయి. ప్రభుత్వంలో చేరాల్సిందిగా ఆ పార్టీలను ముఖ్యమంత్రి పలుమార్లు ఆహ్వానించిట్టు ఆధవ్ అర్జున చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు టీవీకే భాగస్వామ్య పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయని అన్నారు. బీజేపీతో పొత్తుపెట్టుకోవాలని అన్నాడీఎంకే పార్టీ బాస్ పళనిస్వామి నిర్ణయమే ఆ పార్టీ ఓటమికి కారణమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. డీఎంకేతో పొత్తుతో అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడంపై అడిగినప్పుడు, డీఎంకేతో పొత్తు పెట్టుకోవడం తప్పని అన్నాడీఎంకే క్యాడర్ గ్రహించినందునే వారు టీవీకేకు సపోర్ట్ చేశారని అన్నారు. అన్నాడీఎంకే రెబల్ వర్గం నేత సీవీ షణ్ముగం నాయకత్వంలోని 25 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో టీవీకేకు మద్దతు ఇవ్వడంపై మాట్లాడుతూ, ఎవరికి మద్దతివ్వాలో నిర్ణయించుకునే హక్కు ఎమ్మెల్యేలకు ఉంటుందని ఆధవ్ అర్జున చెప్పారు.

# భారీగా ఎండలు.. తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ కీలక సూచనలు..

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తమయ్యారు. ఎండల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగాన్ని, రాష్ట్ర ప్రజలను ఆయన అలర్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ ప్రత్యేక హెచ్చరికలు కూడా జారీ చేసింది. దీంతో అధికారులు, రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆజ్ఞాపించారు. అలాగే ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ బాధితులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మరోవైపు పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు సీఎం. మధ్యాహ్నం వేళ ప్రయాణాలు తగ్గించాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తగిన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది.

# సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి


కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం

ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుంది



అందులో న్యాయస్థానాలు

జోక్యం చేసుకోలేవు



## కులగణనపై సీజేఐ ధర్మాసనం కీలక తీర్పు

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు.సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. జనగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించి ంది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అం దులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

# చంద్రయాన్-3 మరో సంచలనం.. విక్రమ్ ల్యాండర్ కీలక ఆవిష్కరణ..

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ఇస్రో చేపట్టిన చంద్రయాన్–3 మిషన్ మరో కీలక శాస్త్రీయ ఆవిష్కరణకు దారితీసింది. విక్రమ్ ల్యాండర్ చేసిన చిన్న ‘హాప్ ఎక్స్‌పెరిమెంట్’ చంద్రుడి దక్షిణ ధృవ ప్రాంత ఉపరితలం గురించి కొత్త వివరాలను బయటపెట్టింది. మిగిలిపోయిన ఇంధనాన్ని ఉపయోగించుకోవాలనే అనూహ్య నిర్ణయంతో ఈ ప్రయోగం చేపట్టారు. చంద్రుడిపై శివశక్తి పాయింట్ వద్ద ఉన్న నేల గతంలో భావించిన దానికంటే చాలా వైవిధ్యమైనదని, సంక్లిష్టమైనదని వెల్లడించే ఒక మైలురాయిగా ఈ ప్రయోగం నిలిచింది.ఈ ప్రయోగంలో ల్యాండర్ సుమారు 40 నుంచి 50 సెంటీమీటర్లు పైకి ఎగిరి, కొద్దిదూరం పక్కకు వెళ్లి మళ్లీ సాఫ్ట్‌గా ల్యాండ్ అయింది. ఈ ప్రయోగం వల్ల చంద్రుడి ఉపరితలంపై ఉన్న పై పొర తొలగిపోయి, లోపలి మట్టిని చంద్ర సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ పరికరం పరిశీలించే అవకాశం లభించింది. దీంతో చంద్రుడి మట్టి ఒకేలా కాకుండా పలు పొరలుగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పైభాగం పొర చాలా మెత్తగా ఉండగా, కింద భాగం మరింత ఘనంగా ఉందని అధ్యయనం తెలిపింది).ఈ సమాచారం భవిష్యత్ చంద్ర మిషన్లకు చాలా కీలకంగా మారనుంది). ముఖ్యంగా నాసా ఆర్టెమిస్ మిషన్ ద్వారా చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలనే ప్రణాళికలకు ఈ డేటా ఉపయోగపడనుందని నిపుణులు చెబుతున్నారు. 2023 జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్ 3, చంద్రుని దక్షిణ ధృవం ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ అయి ప్రపంచాన్ని అబ్బురపరిచింది. చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన మొట్ట మొదటి దేశంగా భారత్ నిలిచింది.

# కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేశాం: బండి సంజయ్

బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారు

ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారు.

నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను..


చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించా

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు. కమిట్‌మెంట్‌తో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడతారని చెప్పుకొచ్చారు.

### నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను..

ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. చనిపోయిన తర్వాత కూడా బీజేపీ జెండా కప్పాలని కోరుకునే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తనని చెప్పుకొచ్చారు. తన కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించానని ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించానని తెలిపారు. కొత్త పార్టీ వస్తుందనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాల కోసం పనిచేస్తారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని తేల్చి చెప్పారు. తమ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని కొనియాడారు.



### కుటుంబ పాలనను తిరస్కరించారు..

ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కేసీఆర్ ఏమైనా మాట్లాడొచ్చని.. కానీ తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనను తిరస్కరించారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనను తామే అంతం చేశామని అన్నారు. ఆయన కుటుంబ పాలన, గడీల రాజకీయాలను బద్దలు కొట్టామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# నిర్మలా సీతారామన్‌తో భేటీ.. తెలంగాణకు అదనపు ఆర్థిక సాయం కోరిన భట్టి

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం ముగిసింది. రాష్ట్ర అభివృద్ధి, విద్యా మౌలిక వసతులు, మూలధన వ్యయాలకు సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఏఎస్‌సీఐ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్య మంత్రి కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న భారీ పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి వివరించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్( సహా విద్యా రంగంలో చేపడుతున్న భారీ పెట్టుబడులకు సంబంధించి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ ఆమోదించిన విదేశీ ద్రవ్య సహకార ప్రాజెక్టులకు ఎఫ్ఆర్‌బీఎమ్ పరిమితుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులు, కుట్రదారులు జైలుకెళ్లడం ఖాయం: మధుసూదన్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి విచారణ ముగిసింది. కాంగ్రెస్ నేత స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మధుసూదన్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్టు సిట్ గుర్తించింది. అందులో భాగంగానే కాంగ్రెస్ నేతను విచారణకు పిలిచిన సిట్ అధికారులు.. స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ.. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్‌ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని తెలిపారు. సిట్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లు చెప్పారు.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో తన ఫోన్ ట్యాప్ జరిగిందని సిట్ చెప్పిందని కాంగ్రెస్ నేత అన్నారు. ట్యాప్ విషయాన్ని నిర్ధారిస్తూ ఆధారాలు చూపించారని తెలిపారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్ ట్యాప్ చేశారన్న విషయం తెలియగానే ఆశ్చర్యానికి గురైనట్లు తెలిపారు. అధికార దాహం కోసం కేసీఆర్ ఎంతటి నేరానికైనా పాల్పడతారని మండిపడ్డారు. సొంత చెల్లి ఫోన్‌ను కూడా కేటీఆర్ ట్యాప్ చేయించారని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులు, కుట్రదారులు త్వరలోనే జైలుకెళ్తారని మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.

# భయపడాల్సిన అవసరం లేదు.. అమితాబ్ ఆరోగ్యంపై స్పష్టత

ముంబై:

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ ఆరోగ్య పరిస్థితిపై మరోసారి రకరకాల ఊహాగానాలు పుట్టుకొచ్చాయి. అమితాబ్ ముంబైలోని నానావతి ఆస్పత్రిలో చేరారనే వార్తలపై సన్నిహిత వర్గాలు స్పందించాయి. మే 16వ తేదీన అమితాబ్ ఆసుపత్రికి వెళ్లిన మాట వాస్తవమే కానీ.. అది కేవలం రొటీన్ చెకప్ కోసమే అని స్పష్టం చేశాయి. పరీక్షలు పూర్తయిన తర్వాత ఆయన్ను డిశ్చార్జ్ చేశారని తెలిపాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగుందని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ఆ ఊహాగానాలకు చెక్ పెట్టినట్లైంది. ూశ్రీంశీ =ఘు౧ – ఎన్టిఆర్ బర్త్‌డే స్పెషల్.. పెట్స్‌ని పరిచయం చేశారు. మరోవైపు అమితాబ్ ఆరోగ్యంపై అభిమానులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఆయన తన బ్లాగ్‌లో పోస్ట్ పెట్టారు. క్షేమంగా ఉన్నట్లు చెప్పిన ఆయన ‘ప్రేమ, ప్రార్థనలు.. ఇంకా మరెన్నో..’ అని నోట్ పెట్టారు. 83 ఏళ్ల వయసులోనూ అమితాబ్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ప్రభాస్ హీరోగా నటించిన ‘కల్కి 2898–ూణ’ సీక్వెల్‌తో పాటు ‘సెక్షన్ 84’ అనే కోర్టు రూమ్ డ్రామాలో నటిస్తున్నారు. త్వరలోనే పాపులర్ రియాలిటీ షో ‘కౌన్ బనేగా కరోడ్‌పతి’ సీజన్ 18తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు.




న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# విలీనంతో ఇంటర్ విద్య బలోపేతం

తెలంగాణ విద్యా ప్రణాళికలో భాగంగా ఉన్నత పాఠశాల వ్యవస్థలో ఇంటర్ విలీనం ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తాత్కాలికంగా ఇంటర్ విలీనం ప్రక్రియ వాయిదా వేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ, భవిష్యత్తు విలీనం ప్రక్రియను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యలో మార్పులు, చేర్పులు చేస్తున్నది. ఈ మేరకు విద్యా సంవత్సరమే తొలి కసరత్తులో భాగంగా నూతన సిలబస్ రూపొందించడంతోపాటు, నూతన పరీక్షా సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఆ మేరకు అవసరం అయిన పాఠ్యపుస్తకాలు కూడా తెలంగాణ ప్రభుత్వం కళాశాల ప్రారంభం నాటికి పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నది. ఈ సంస్కరణలు కూడా తెలంగాణ విద్యా ప్రణాళికలో చెప్పినట్లుగా నూతన విద్యా విధానం –2020, విద్యా హక్కు చట్టం –2009లో ప్రతిపాదించిన ప్యాట్రన్, అభ్యసన సామర్థ్యాలు ఆధారంగానే మార్పుకు శ్రీకారం చుట్టింది. మూల్యాంకనం ప్రక్రియలో కూడా నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రక్రియను ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత 55 ఏళ్ళుగా ఉన్నత డిగ్రీ విద్యకు, ప్రాథమికోన్నత విద్యకు అనుసంధానంగా ఇంటర్మీడియట్ వ్యవస్థ కొనసాగుతూ వచ్చింది. తాజా మార్పులతో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ బోర్డు స్థానంలో తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ బోర్డు కొంత సమయం సర్దుబాటుతో ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే విద్యా హక్కు చట్టం అనుసరించి గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1002 గురుకుల పాఠశాలలు, కెజిబివిలు 475 పాఠశాలలు, మోడల్ స్కూల్స్ 190లలో ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యతో అనుసంధానం చేసి బోధిస్తున్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహణలో ఉన్న నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక మిగిలిన 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పాఠశాల విద్య, 5 వేల ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం చేస్తే విలీనం ప్రక్రియ పూర్తి అయినట్లు అవుతుంది. నూతనంగా ప్రారంభించనున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు ఇంటర్ నుండి నర్సరీ వరకు ఆంగ్ల మాధ్యమంలో అందుబాటులోకి రానుంది. ప్రతిఏటా ఐదు లక్షల పైచిలుకు విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత పొందితే 17 శాతం విద్యార్థులు డ్రాఫవుట్ అవుతుండగా 3 లక్షల మంది విద్యార్థులు అంటే 66.5 శాతం మంది 1472 ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యను పొందుచున్నారు. కేవలం 16.5 శాతం విద్యార్థులు అంటే ఓ లక్షలోపుమాత్రమే ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పరిస్థితి ఉంది. అంతేకాదు ప్రభుత్వ కళాశాలల్లో చేరిన విద్యార్థుల హాజరు 49 శాతంగానే ఉంటుంది. 51 శాతం విద్యార్థుల గైర్హాజరు ఉంది. ఎలక్ట్రానిక్ థంబింగ్ సిస్టం ఇంటర్ గైర్హాజరును బయటపెడుతుంది. ఇంతమంది ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల గైర్హాజరు వెనుక చాలా కారణాలు ఉన్నాయి. కొందరు విద్యార్థులు పనుల్లో నిమగ్నమై ఉండగా, మరి కొందరు ఉద్దేశపూర్వకంగానే గైర్హాజరు అవుతున్నారు. వాటన్నింటిని పరిష్కారం చేయడంద్వారా మాత్రమే విద్యార్థుల నిలకడ కొనసాగుతుంది. తాజాగా ఇంటర్మీడియట్ విద్యను ఉన్నత విద్యతో అనుసంధానం చేయడం ద్వారా డ్రాపవుట్స్ నిరోధంతోపాటు, నాణ్యమైన విద్య ప్రభుత్వ రంగంలో లభించే అవకాశం ఉంది. తాజాగా ప్రభుత్వం నూతన పాఠ్యపుస్తకాలలో డయాగ్రామ్స్, నాలెడ్జ్ యాక్సెస్, క్యూఆర్ కోడ్స్, ఇండియన్ నాలెడ్జ్ సమాచారం పాఠ్యపుస్తకాలులో సంక్షిప్తపరిచి అధునాతన, సులభ ప్రక్రియలుగా పొందుపర్చారు. ఇక సులభతరంగా పాఠ్యాంశాలు అర్థం కావడానికి స్టిమ్యూలేషన్ విధానంతో పాఠ్యాంశాలు అమర్చారు. ఇలా మారిన ఇంటర్ పాఠ్యపుస్తకాలు జూన్ నెల 12 కల్లా విద్యా సంస్థలకు అందే ఏర్పాట్లు చేస్తున్నారు. మారిన సిలబస్ ఆధారంగా బోధనా ప్రక్రియలో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అన్ని రకాల కాంపిటీషన్స్ కవర్ అయ్యేలా నూతన పాఠ్యాంశ ప్రణాళిక శాస్త్రీయ విధానంలో రూపొందించారు. గతంలో ఇంటర్మీడియట్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీకి రెండు సంవత్సరాలకు కలిపి 30 మార్కులు ప్రాక్టికల్ మార్కులు ఉండగా, ప్రస్తుతం దానిని రెండుగా విభజించి 11వ తరగతికి 15 మార్కులు, 12వ తరగతికి 15 మార్కులు ఏడాదికి ఆయా ఏడాదినే ఇస్తారు. మొత్తంగా రెండు సంవత్సరాల గరిష్ట మార్కులు 30గా నిర్ధారించారు. గణితం సబ్జెక్టులో కూడా యాక్టివిటీ బేష్ లెర్నింగ్ ప్రవేశపెట్టి 11, 12 తరగతులకు 15о15 చొప్పున మార్కులు ఇస్తారు. ఇంటర్నల్ అసెస్‌మెంట్ పేరుతో మరో 15о15 మార్కులు ఇస్తారు. ఇక గణితంకు ప్రధాన పరీక్ష గతంలో మాదిరిగా 70 మార్కులకు కాకుండా 60 మార్కులకే నిర్వహిస్తారు. ఇక హ్యూమానిటీస్, ఆంగ్లం, తెలుగు, సంస్కృతం, హిందీ సబ్జెక్టలలో అంతర్గత మూల్యాంకనం విధానం ప్రవేశపెట్టి యాక్టివిటీ బేష్‌కు 20 మార్కులు, ప్రధాన పరీక్షకు 80 మార్కులు కేటాయిస్తారు. అయితే 100 మార్కులు జవాబు రాయడానికి మూడుగంటలు పరీక్ష సమయం కేటాయించారు. ప్రస్తుతం ఆ గరిష్ఠ మార్కులు 80 లేక 60 కి తగ్గించి నప్పుడు పరీక్ష సమయం కూడా తగ్గించాల్సి ఉంటుంది. పరీక్ష ప్రశ్నల్లో కూడా కేవలం వ్యాసం రూపంలోనే కాకుండా మల్టిపుల్ చాయిస్, ఐచ్ఛిక ప్రశ్నలకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. మారిన ప్రశ్నాపత్రం మోడల్ పబ్లిక్ డొమేన్‌లో ఉంచవలసిన అవసరం ఉంది. నిరంతర సమగ్ర మూల్యాంకనం అనేది ఒత్తిడి, క్లిష్టత లేని పరీక్ష విధానంగా రుజవు చేసుకుంది. ఇంటర్మీడియట్ పరీక్షలో ఒక్క నాలెడ్జ్‌ను మాత్రమే ప్రమాణంగా తీసుకోకుండా మారిన సిలబస్, పాఠ్యపుస్తకాలు ఆధారంగా ప్రశ్నాపత్రాలు రూపొందించాల్సి ఉంటుంది. ఎంఇసి గ్రూపుకు ప్రత్యేక ప్రశ్నాపత్రం రూపొందిస్తారు. అంతేకాకుండా మారుతున్న ప్రాధాన్యతలను బట్టి ఇంటర్మీడియట్ స్థాయిలో (ఎసిఇ) గ్రూపు అంటే అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ గ్రూపును కొత్తగా ప్రవేశపెడుతున్నారు. ఇదో సరికొత్త ప్రయోగం! ఈ మార్పులన్నీ ఈ ఏడాది అమలు జరిపి ఎదురయ్యే సవాళ్ళను అధిగమించి ఇంటర్మీడియట్‌ను సూత్ర బద్ధంగా పాఠశాలల వ్యవస్థతో అనుసంధానం చేయనున్నారు. విలీన సవాళ్ళు, సమస్యలు తొలగించే వరకు ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి బోర్డులో విలీనం తాత్కాలికంగా ప్రభుత్వం వాయిదా వేసింది. తాజాగా సిలబస్, మూల్యాంకనం విధానం, మార్కుల ప్యాట్రన్, నూతన పాఠ్యపుస్తకాలు ముద్రించడం ద్వారా ఇంకా ఇంటర్ విలీనం ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చినట్లే భావించవచ్చును. ఇంటర్ విద్యను, ఉన్నత పాఠశాల వ్యవస్థతో అనుసంధానం చేయడం వలన ఇంటర్ లో డ్రాపవుట్స్ సమస్య తగ్గడంతోపాటు అశాస్త్రీయమైన బట్టీ విధానానికి మంగళం పాడినట్లే! ఇదే విధానం ప్రైవేటు విద్యా వ్యవస్థలో కూడా అమలు జరపాల్సి ఉంటుంది. కనుక ఇంటర్ విద్యలో ఇంకా పారదర్శకత చోటు దొరకుతుంది. తెలంగాణ విద్యా ప్రణాళికననుసరించి ఇంటర్మీడియట్‌లో వచ్చిన మార్కులు ఆధారంగా ఫార్మసీ, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ డిగ్రీ ప్రవేశాలు ఉన్నందున ఇంటర్‌లో వచ్చే మార్కుల కు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల విద్యలో ఇంటర్ విలీనం చేసేందుకుగా ప్రభుత్వం, విద్యాశాఖ అడుగులు ఉన్నాయి? అయితే మారిన పాఠ్యాంశం బోధనా, పాఠ్యపుస్తకాలు కనుగుణంగా ఇప్పుడు అధ్యాపకులు, ఉపాధ్యాయులకు శిక్షణ ప్రాధాన్యత సంతరించుకోనుంది. అంతేకాకుండా లేని చోట సరికొత్త ల్యాబ్ సౌకర్యాలతోపాటు, ఇంటర్మీడియట్ తరగతులకు మధ్యాహ్నం భోజనం వర్తింపజేయవలసి ఉంటుంది. అందుకు తగ్గ నిధులు విడుదల ప్రభుత్వ ప్రధాన బాధ్యత. ఇంటర్ బోర్డును ఉన్నత పాఠశాల వ్యవస్థలో విలీనం చేయడం వలన బోధనావ్యవస్థను కూడా చాలా వరకు అరికట్టే అవకాశం ఉంది. పాఠశాలల్లో పిజిటి టీచర్లకు ఇంటర్ బోధించే అవకాశం లభిస్తుంది.




# ఎబోలా అరికట్టే చర్యలు బలోపేతం

## ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే వారిపై ఆంక్షలు వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా

**వాషింగ్టన్,**

ఎబోలా వ్యాప్తిని నివారించడానికి ముందుజాగ్రత్త చర్యలను బలోపేతం చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిలో భాగంగా వ్యాధి వ్యాప్తి చెందిన ఆఫ్రికా ప్రాంతాల నుండి వచ్చే విమాన ప్రయాణికులను పరీక్షించడంతో పాటు, వీసాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డి ఆర్ సి) లో ప్రాణాంతకమైన ఎబోలా వ్యాప్తిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన నేపథ్యంలో, యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) ఈ నివారణ చర్యలను చేపట్టింది. విమానాశ్రయాలలో స్క్రీనింగ్‌తో పాటు, గత 21 రోజులలోపు ఉగాండా, డి ఆర్ సి, దక్షిణ సూడాన్‌లకు ప్రయాణించిన అమెరికా యేతర పాస్‌పోర్ట్ హోల్డర్లపై ప్రవేశ ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఉగాండాలోని కంపాలాలో ఉన్న అమెరికా రాయబార కార్యాలయం అన్ని వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేసి, ప్రభావితమైన దరఖాస్తుదారులకు సమాచారం అందించింది. డి ఆర్ సి లో ఉన్న ఒక అమెరికన్ సిబ్బందికి ఎబోలా వైరస్ సోకినట్లు డబ్ల్యుహెచ్ ఒ ప్రతినిధి సతీష్ పిళ్ళై ధృవీకరించారు. ఆ వ్యక్తికి పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో, చికిత్స నిమిత్తం జర్మనీకి తరలించేందుకు యత్నిస్తున్నామని అన్నారు.



అలాగే అతనితో పరిచయం ఉన్న మరో ఆరుగురిని క్వారంటైన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు తక్షణ ప్రమాదం తక్కువగానే ఉందని అంచనా వేస్తున్నామని, అయితే మారుతున్న పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తున్నట్లు సిడిసి తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేస్తూనే, ప్రస్తుతానికి ఇది ఆఫ్రికాకే పరిమితమైందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ఎబోలా సంక్షోభంపై ట్రంప్ ప్రభుత్వం స్పందిస్తున్న తీరుపై అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఒ) నుండి అధికారికంగా వైదొలగడం, గతంలో ఎబోలా నివారణలో కీలక పాత్ర పోషించిన 'యుఎస్ ఎఐడి' (యుఎస్ ఎఐడి) నిధులలో కోత విధించడం ప్రస్తుత నియంత్రణ ప్రయత్నాలపై ప్రతికూల ప్రభావం చూపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం తీసుకుంటున్న ప్రయాణ నిషేధాలు కేవలం నాటకమేనని, ట్రంప్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా వెనుకబడి వ్యవహరిస్తోందని జార్జ్‌టౌన్ యూనివర్శిటీ నిపుణులు మాథ్యూ కావనాగ్ విమర్శించారు. గతంలో ప్రభుత్వ ఏజెన్సీల సమన్వయం వల్ల వ్యాధిని వేగంగా అరికట్టగలిగారని, కానీ ఇప్పుడు వందలాది కేసులు నమోదై, తీవ్రంగా వ్యాపించిన తర్వాతే చర్యలు చేపట్టడం అమెరికా వ్యూహాత్మక వైఫల్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తాము స్థానిక ఆరోగ్య సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, తక్షణ ప్రతిస్పందన చర్యల కోసం 13 మిలియన్ డాలర్ల సహాయాన్ని సమీకరించినట్లు సిడిసి ప్రకటించింది.

# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

## మత్స్యకారుల సేవలో పథకం కింద రూ.262 కోట్లు విడుదల


## మన తీరంలో మనదే బోటు..మనదే వేట

## పొరుగు రాష్ట్రాల మత్స్యకారులకు స్థానం లేదు

## సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**నెల్లూరు,**

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ.262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటూ మనదే.. వేటా మనదే' అని సీఎం అన్నారు. తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులుంటాయన్నారు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014–19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని సీఎం అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు ఇబ్బందులు ఉండవన్నారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. 'జువ్వలదిన్నె హార్బర్ మీ సొంతం.. నకిలీ ప్రచారాలు నమ్మొద్దన్నారు. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'మీ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్ల మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు. ఆక్వాను ఎక్కువ చేయాలని సీఎం పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మత్స్యకారుల సాయాన్ని రూపాయి కూడా పెంచలేదని సీఎం విమర్శించారు. 2019–24 మధ్య జగన్ విధ్వంసకర పాలన చేశారని మండిపడ్డారు. 18 నెలల్లో తిరుపతి నుంచి బుల్లెట్ వాహనాలు తయారీ మొదలవనుందని తెలిపారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. టీడీపీ డీఎన్‌ఏలో బీసీలు ఉన్నారని.. మనది తిరుగులేని అనుబంధమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. పరిశ్రమలు, అభివృద్ధిని గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టులో స్థానికులకే ఉద్యోగాలు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.



# వైసిపి ఆందోళనలకు స్పందన ఏదీ

## పార్టీ నేతలే ఎక్కడా పాల్గొనలేదు

## మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు,**

:పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నేతలు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు పూర్తిగా విఫలమయ్యాయని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఈ ఆందోళనల్లో మీ పార్టీ వాళ్లే పాల్గొన లేదనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. సోమవారం మీరు చేపట్టిన ధర్నాలు చూసి.. మీ పార్టీ నేతలే నవ్వుకుంటున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మంగళవారం రాజధాని అమరావతిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజీల్ ధరలు జగన్ ప్రభుత్వ హయాంలోనే పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు మీరే ఆందోళన చేయడం ఏమిటని వైసీపీ నేతలను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మీ పార్టీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి పెంచిన ధరలపై మీరే ఆందోళన చేస్తారా? అంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. టీడీపీ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ సమయంలో పెట్రోల్, డీజిల్‌పై తాము నయాపైసా పెంచామా? అని వైసీపీ నేతలను సూటిగా ఆయన ప్రశ్నించారు. అసలు విషయాలు తెలుసుకోకుండా వైసీపీ నేతలు రో÷–డడెక్కి ఆందోళన చేయడం సిగ్గు చేటని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభివర్ణించారు. గతంలో మీ ప్రభుత్వం పెంచిన ధరలపై మీరే ఆందోళన చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారనే విషయాన్ని తెలుసుకోవాలంటూ వైసీపీ కేడర్‌కు ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అసలు వైసీపీకి రాజకీయ పార్టీగా ఉండే అర్హత లేదని ఆయన కుండ బద్దలు కొట్టారు. వైసీపీ హయాంలో అరాచకాలకు అంతే లేకుండా పోయిందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ ధరలు పెంచడమే కాకుండా.. నకిలీ మద్యం ఇచ్చి వేలాది మంది ప్రజల ప్రాణాలు తీయలేదా? అంటూ వైసీపీ నేతలను నిలదీశారు. ఆ విషయాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదనే విషయాన్ని తెలుసుకోవాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

# శాండియాగో ఇస్లామిక్ సెంటర్‌లో కాల్పులు

## ముగ్గురు మృతి..పోలీసుల దర్యాప్తు

**శాన్ డియాగో,**

అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. శాన్ డియాగోలోని ఒక ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు. మసీదు, ఇస్లామిక్ పాఠశాల ఉన్న సముదాయంలో ఈ దాడి చోటుచేసుకుంది. జాతి విద్వేషం, మతపరమైన ద్వేషమే ఈ ఘటన వెనుక కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దక్షిణ కాలిఫోర్నియాలో సోమవారం జరిగిన ఈ ఘటనలో దాడికి పాల్పడిన ఇద్దరు యువకులు కూడా తుపాకీ గాయాలతో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తమను తామే కాల్చుకున్నట్లు భావిస్తున్నామని శాన్ డియాగో పోలీస్ చీఫ్ స్కాట్ వాల్ వెల్లడించారు. ఇది ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన దాడి కావడంతో, జాతి వివక్షాపూరిత నేరంగా దర్యాప్తు చేస్తున్నాం అని ఆయన మీడియాకు తెలిపారు. దుండగుల వయస్సు 17, 19 సంవత్సరాల మధ్య ఉండొచ్చని అధికారులు పేర్కొన్నారు. మృతులలో ఒకరు ఇస్లామిక్ సెంటర్‌లో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నారని, ఆయన సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు తెలిపారు. మరణించిన ముగ్గురూ పెద్దవారేనని, పాఠశాలలో ఉన్న పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## చౌటుప్పల్ మెడికల్ షాప్‌ల బంద్ విజయవంతం




**చౌటుప్పల్ మే 20 (న్యూస్ వార్ )**

ఆల్ ఇండియా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపుమేరకు చౌటుప్పల్ మండలంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాపుల బంద్ నిర్వహించి అసోసియేషన్ సభ్యులు చౌటుప్పల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనిదేశించి యాదాద్రి భువనగిరి కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఆన్లైన్లో మందులు తీసుకోరాదని, ప్రభుత్వం ఆన్లైన్ మెడికల్ వ్యాపారాన్ని బందు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు అయ్యాడపు ప్రతాప్ రెడ్డి కార్యదర్శి తిరందాస్ వెంకటేష్ ఉపాధ్యక్షుడు గర్దాస్ నరసింహా దౌడల రమేష్ తూర్పునూరు వెంకటేష్ మరియు కార్యవర్గ సభ్యులు కటికం ప్రశాంత్ రచ్చ వెంకటరమణ భాస్కర్ శ్రీకాంత్ వినోద్ కుమార్ రాజు గణేష్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్







**చండూర్ మే 20 (న్యూస్ వార్ )**

చండూర్ మున్సిపాలిటీ హైస్కూల్ గ్రౌండ్లో కింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో తోకల లక్ష్మయ్య గారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని చండూరు మండల మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గండూరి నాగేష్ , కారింగ్ యాదయ్య, మాదగోని ఆంజనేయులు, నక్కపోతు సురేష్, కారింగ్ రవీందర్(కరాటే మాస్టర్ ), నలగంటి రమేష్ , రామగిరి మోహన్, సుంకోజు శ్రీను, సోమ రవికుమార్, పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మార్కెట్ కమిటీ సమావేశం

**చౌటుప్పల్ మే 20 (న్యూస్ వార్)**

చౌటుప్పల మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ సాధారణ సమావేశము మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలోఈరోజు జరిగింది. ఈసమావేశంలో కమిటీ సభ్యులు రైతుల కొరకు మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన షెడ్డును ధాన్యం నిల్వ కొరకు గోదాముగా మార్చుటకు, ధర్మారెడ్డి పల్లిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలములో నూతన గోదామ నిర్మించుట కొరకై సంచాలకులు వ్యవసాయ మార్కెట్ శాఖ హైదరాబాద్ గారికి తగు ప్రతిపాదనలు పంపించుటకు మరియు రైతుల సౌకర్యార్థమై 1000 టార్పలిన్ లను ఏర్పాటు చేయుటకై జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరికి లేఖ వ్రాయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇట్టి సాధారణ సమావేశమునకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, శ్రీమతి మొగుడాల పావని మున్సిపల్ చైర్పర్సన్, ఏపీఎస్ చైర్మన్ వెల్మినేడు ఏనుగు రఘు మా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బోయ వెంకట్, శ్రీమతి ఢిల్లీ చంద్రకళ, కే నవీన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్, సిహెచ్ వెంకట్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, చెరువు వెంకటేశం, డివిజయ, జై కృష్ణమూర్తి, నాగరాజు గారు ఏవో చౌటుప్పల్ మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు



# ఐక్యత వైపు సాగే ధర్మగమనానికి నాంది హిందూ సమ్మేళనం

## అందరినీ ఆకట్టుకున్న గట్టుప్పల్ హిందూ సమ్మేళనం

**గట్టుప్పల్ మే 20 (న్యూస్ వార్ )**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు రాత్రి గట్టుపల్




మండల కేంద్రంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ మాన్యశ్రీ మంత్రిప్రగడ శ్రీధర్ జీ. ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ పీఠాధిపతులు. విశిష్ట అతిథిగా దుబ్బాక యాదయ్య విచ్చేశారు. మహిళలు పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త శ్రీధర్ జీ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని హిందువులలో పేరుకొని పోతున్న ఆత్మనున్యతా భావం తొలగించడానికి 1925 లో డాక్టర్ హెడ్గేవార్ నాగపూర్ లో ప్రారంభించారని తెలియజేశారు. అయితే ఈరోజు దేశ విదేశాలలో శాఖలు కలిగినటువంటి ఇంత పెద్ద సంఘాన్ని ప్రారంభించిన డాక్టర్ జీ యొక్క మూలాలు మన తెలంగాణ ప్రాంతంలోనేనని వారి స్వస్థలం నిజామాబాద్ జిల్లా లోని కందకుర్తి అనే గ్రామమని తెలియజేశారు. సంఘస్థాపనకు ముందు స్వాతంత్రం కోసం జరుగుతున్న పోరాటంలో పాలుపంచుకుంటున్న డాక్టర్ జీ కి అసలు మనం ఎందుకు స్వాతంత్రాన్ని కోల్పోవాల్సి వచ్చింది అనేటువంటి ప్రశ్న ప్రతిక్షణం మనసులో తొలుస్తుండేదని.



అత్యధిక సంఖ్యాకులం అయిన మన భారతీయులను కొద్ది మంది విదేశీయులు వచ్చి ఎలా పరిపాలించగలుగుతున్నారనేటువంటి ప్రశ్న అనుక్షణం మనసులో మెదులుతుండేదని. ఈ దిశలో ఆలోచించిన డాక్టర్ జీ కి ఈదేశంలో ఉన్నటువంటి అనైక్యత, స్వార్థ చింతననే దీనికి మూల కారణమని గుర్తించారు. స్వాతంత్రం సంపాదించుకున్న దాని నిలబెట్టుకునేటువంటి మానసిక దృఢత్వం సంఘటిత భావన భారతీయులలో అవసరమని తలంచి వెంటనే స్వాతంత్రం కోసం తాను పనిచేస్తున్న కాంగ్రెస్ సంస్థ నుంచి విడివడి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనే సంస్థను స్థాపించి. హిందువులలో ఐక్యత కోసం ప్రయత్నాలు ప్రారంభించాడు. అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న తర్వాత దేశంలో ఈరోజు ఒక బలమైన శక్తిగా ఆర్ఎస్ఎస్ రూపుదిద్దుకుంది.

సమాజంలో నిస్వార్థ సేవకు ప్రతీక అంటే ఆర్ఎస్ఎస్ అని ఎందరో మహనీయుల చేత కొనియాడ బడుతుంది అని అన్నారు. ఈ దేశంలో ఎన్నో సంస్థలు ప్రారంభించబడ్డాయి. కానీ అవేవీ 100 సంవత్సరాల పాటు నిలదొక్కుకోలేదు ఆర్ఎస్ఎస్ మాత్రం 100 సంవత్సరాల ప్రయాణాన్ని జగ్గీజయంగా కొనసాగిస్తూ ఉండడానికి కారణం సంఘం






కోసం సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ కాషాయం కట్టని సన్యాసుల్లాగా పని చేసే ప్రచారక్ వ్యవస్థ మూలమని కుటుంబాన్ని పూర్తిగా త్యాగం చేసి కేవలం సంఘం కోసం పనిచేసే ప్రచారకులు 5000 వరకు ఉన్నారని, అలాగే ఎన్నో వేలమంది గృహస్తులైన స్వయం సేవకులు కూడా తమ అత్యధిక సమయాన్ని సంఘ కార్యక్రమాల కోసం సమాజ కార్యక్రమాల కోసం కేటాయిస్తూ ఉన్నారని ఆయన తెలియజేశారు. దేశంలో ఏ మూల ఎక్కడ ఏ విపత్తు సంభవించిన భరతమాతకు ఎక్కడ ఆపద వాటిల్లుతుందని తెలిసిన అక్కడ మేమున్నాం అంటూ స్వయంసేవకులు వాలిపోతుంటారని, స్వయం సేవకులందరికీ శ్రద్ధాకేంద్రం భారతమాతనేనని ఆయన తెలియజేశారు. హిందూ మతం ఎంతో విశిష్టమైనదని పశు పక్షాదుల్లో సైతం పరమాత్ముని చూస్తామని అలాంటిది ఈరోజు స్వార్థ చింతన పెరిగి సాటి మానవులను సైతం సమానంగా చూసేటువంటి మానసిక స్థితిని కోల్పోతున్నారని వాపోయారు. ప్రపంచంలో ఎన్నో మార్పులు వస్తున్నప్పటికీ సాటి మానవుని సమానంగా చూసేటటువంటి మార్పు ఈరోజుకు మానవుల్లో రావడంలేదని ఇది మన సమాజ విచ్ఛిన్నానికి దారితీస్తుందని హెచ్చరించారు. మనుషుల మనసులు కలుషితమవుతున్నట్లే వాతావరణం కూడా కలుషితం అవుతుందని, కల్తీ పెరిగిపోయిందని పర్యావరణం దెబ్బతింటుందని దీనితో 20 ఏళ్ల యువత సైతం అనేక రోగాల బారిన పడుతున్నారని తాను సంపాదించింది సైతం మూడు పూటలా తినలేక పోతున్నారని అంతేకాకుండా సాటి మనిషి జీవనశైలిని పోటీగా తీసుకొని సంపాదనలో పడి కుటుంబానికి దూరమవుతున్నారని పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు ఏం చేస్తున్నారు అనేటు వంటి కనీస అవగాహన కూడా కుటుంబ పై లేకపోవడం వల్ల ఈరోజు మన

మగ పిల్లలు మత్తుమందులకు అలవాటు పడటం, మన ఆడపిల్లలు లవ్ జిహాద్ కు బలి కావడం జరుగుతుందన్నారు. కనీసం రోజులో ఒక పూట భోజన సమయంలో అయినా కుటుంబ సభ్యులందరూ కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆ పావు గంట సేపు సెల్లుకు, టీవీకి దూరంగా ఆత్మీయతను కలబోసుకుంటూ భోజనం చేయాలని దీనివల్ల కుటుంబంలో ప్రేమ పెరగడంతో పాటు మన కుటుంబం మీద అవగాహన కలిగి ఉంటామని సైతానుల్లా మన ఆడపిల్లలను కబళించే లవ్ జిహాద్ రాక్షసుల నుంచి మన ఆడపిల్లని రక్షించుకున్న వారం అవుతామని ఆయన తెలియజేశారు విశిష్ట అతిథిగా విచ్చేసిన యాదయ్య మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు అయినటువంటి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజ అభ్యున్నతికి చేస్తున్నటువంటి కృషి అనిర్వచనీయమైనదని హిందుత్వ భావన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఇలాంటి హిందూ సమ్మేళనాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి వారు మాట్లాడుతూ మన ధర్మం మీద దాడి జరిగితే ఏ మాత్రం సహించవద్దని అది జీహాద్ అయినా లవ్ జిహాద్ అయినా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మనమంతా ఐక్యతగా ఉండాలని ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల సందర్భంగా జరుపుతున్న ఈ హిందూ సమ్మేళనాల ఉద్దేశం ఇదేనని మన తల్లిదండ్రుల పట్ల ఎలా ప్రేమగా మెసులుకుంటామో మన భరతమాత పట్ల కూడా అంతే ప్రేమతో గౌరవంతో మెలగాలని కోరారు కృతయుగంతో మొదలైన మన హిందూ సంస్కృతిని కలియుగంలో మన కళ్ళ ముందు పుట్టుకొచ్చిన మతాలు విమర్శిస్తున్నాయని వాటి మాయలో పడి మన హిందువులు మోసపోతున్నారని కాబట్టి మన పిల్లలకు మన పురాణాల గురించి భగవద్గీత గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం, బాధ్యత కూడా తల్లిదండ్రులదే అని ఆయన తెలియజేశారు. హిందూ సమ్మేళనంలో చిన్నారులు నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, ఏకపాత్రాభినయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కాషాయ తోరణాలతో సభా ప్రాంగణం అంతా పండుగ వాతావరణం తలపింపజేసింది. జిల్లా వ్యవస్థాప్రముఖ్ ఖండ ప్రభారి వంజరి స్వామి, జిల్లా గో సేవ ప్రముఖ్ శ్రీరామదాసు శ్రీనివాసచారి, ఖండ కార్యవాహ బావండ్ల అజయ్, చిట్యాల నరేష్, పాండు, కర్నాటి వెంకటేశం, శ్యామ్ తొపాటు గట్టుప్పల గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ హిందూ సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది.

## లింగారెడ్డిగూడెంలో మంచినీటి పథకం ప్రారంభించిన దివిస్

**చౌటుప్పల్ మే 20 (న్యూస్ వార్)**

మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం ఒకటో వార్డు లో దివిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకం ను ఈరోజు మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారు చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం రక్షిత మంచి పథకం ఏర్పాటు చేసిన దీవిస్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఒకటో వార్డు కౌన్సిలర్ కొసునం రాకేష్ రెడ్డి దివిస్ యాజమాన్యం తరపున కిషోర్ గోపి మరియు మాజీ కౌన్సిలర్ కొరగాని లింగస్వామి ఎస్ వెంకట్ రెడ్డి ఎస్ యాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నల్ల పర్వతాలు యాదవ్ ఈశ్వర్ గౌడ్ ఊదరి యాదయ్య భగవంతు రెడ్డి గణేష్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు




Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,